సాక్షి
అన్నమయ్య జిల్లా
శుక్రవారం । 17 । మార్చి । 2023



గాలి.. వాన

వైఎస్‌ఆర్‌, అన్నమయ్య జిల్లాల పరిధిలో గురువారం గాలి,వానతో కూడిన వర్షం కురిసింది. పిడుగుపాటుకు ఒకరు మృతి చెందారు. -8లో



నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

విద్యార్థులు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని డిఫెన్స్‌ రీసెర్చ్‌, డెవలప్‌మెంట్‌ ఆర్గనైజేషన్‌ శాస్త్రవేత్త అన్నారు. -8లో

మదనపల్లె : టమాటా ధరలు (10 కిలోలు)

	కనిష్టం	గరిష్టం
మొదటిరకం	రూ.134	రూ.180
రెండోరకం	రూ.80	రూ.130



మార్కెట్‌కు వచ్చిన మొత్తం సరుకు : 159 మెట్రిక్‌ టన్నులు

పట్టుగూళ్ల ధరలు (రూ.లో)

రకం	కనిష్టం	గరిష్టం
బైవోల్టిన్‌	596	596
సీబీ	-	-



మార్కెట్‌కు వచ్చిన పట్టుగూళ్లు: 205.40 కిలోలు

జిల్లా బుగ్గన సిరిచుక్క

- సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లుగా బడ్జెట్‌లో కేటాయింపులు
- జిల్లాలో సాగునీటి రంగానికి పెద్దపీట
- అగ్రవర్ణ పేదలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం
- మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత



రాజోలి ఆనకట్ట

సాక్షి ప్రతినిధి, కడప: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించింది. బడుగులకు సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే, అభివృద్ధిని పరుగెత్తించే లక్ష్యంతో బడ్జెట్‌ కేటాయింపులు చేసింది. 2023–24 సంవత్సరానికిగాను రూ.2,79,279 కోట్ల వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయ బడ్జెట్‌ రూ.41,436 కోట్లను ఆ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేకంగా ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో వైఎస్సార్‌ పెన్షన్‌ కానుక, రైతు భరోసా, విద్యా దీవెన, వసతి దీవెన, ఉచిత వడ్డీ రుణాలు, వైఎస్సార్‌ వడ్డీ రహిత రైతు రుణాలు, కాపు నేస్తం, జగనన్న చేదోడు, మైనార్టీల సంక్షేమం, కాపు నేస్తం, అగ్రవర్ణ పేదలఉన్నతి, వైఎస్సార్‌ వాహనమిత్ర, నేతన్ననేస్తం, మత్స్యకార భరోసా తదితర సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కేటాయింపులు కొనసాగించింది.

తుంగభద్రబోర్డు, వెలుగొండకు ప్రాధాన్యత

ముఖ్యమంత్రి సొంత జిల్లాలో సాగునీటి పథకాలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చింది. గాలేరు–నగరి సుజల స్రవంతి(జీఎన్‌ఎస్‌ఎస్‌) పథకానికి గతేడాది బడ్జెట్‌లో రూ.439.3 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఈ ఏడాది రూ.855.35 కోట్లు కేటాయించింది. అందులో అవుకు టన్నెల్‌, రాయలసీమ లిఫ్ట్‌కు ప్రాధాన్యత దక్కనుంది. డిసెంబర్‌ నాటికి జీఎన్‌ఎస్‌ఎస్‌ పరిధిలో 50వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలనే కృతనిశ్చయంతో కేటాయింపులు చేపట్టింది. పులివెందుల బ్రాంచ్‌ కెనాల్‌(పీబీసీ) వ్యవస్థకు రూ.106.59 కోట్లు కేటాయించారు. ప్రధానంగా సీబీఆర్‌ యర్రబల్లె లిఫ్ట్‌ స్కీమ్‌కు ప్రాధాన్యత దక్కనుంది. తెలుగుగంగ ప్రాజెక్టుకు(టీజీపీ) రాయలసీమ స్థాయిలో రూ.232.08 కోట్లు కేటాయించారు. అలాగే హంద్రీ–నీవా పథకానికి రూ.122.69 కోట్లు, తుంగభద్ర బోర్డుకు రూ.193.17 కోట్లు, వెలిగొండ ప్రాజెక్టుకు రూ.101.47 కోట్లు, కేసీ కెనాల్‌ పరిధిలో ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజోలి, జొలదరాశి రిజర్వాయర్లు నిర్మాణానికి రూ.225.22 కోట్లు కేటాయించారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే కేసీ కెనాల్‌ పరిధిలో 95వేల ఎకరాల ఆయకట్టు రెండు పంటలు పండించుకునే వెసులుబాటు దక్కనుంది. మొత్తంగా జిల్లాలోని అన్ని ప్రాజెక్టులకు కలిపి 2021–22 బడ్జెట్‌లో రూ. 692.79 కోట్లు కేటాయించగా, 2022–23 బడ్జెట్‌లో రూ. 897.76 కోట్లు కేటాయించారు. 2023–24 తాజా బడ్జెట్‌లో రూ.1,419.24 కోట్లు కేటాయించారు. గతేడాదితో పోలిస్తే రూ.521.48కోట్లు (58శాతం) అదనంగా నిధులను కేటాయించడం విశేషం.

పరిశ్రమల పట్ల ప్రత్యేక చొరవ

రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించి పెద్ద ఎత్తున ఉపాధి కల్పించడం కోసం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ ఎలక్ట్రానిక్స్‌ మ్యాన్‌ఫ్యాక్చరింగ్‌ పాలసీ 2021–24, ఆంధ్రప్రదేశ్‌ ఐటీ పాలసీ 2021–24ను తీసుకొచ్చింది. ఎలక్ట్రానిక్‌ మ్యాన్‌ఫ్యాక్చర్‌ క్లస్టర్‌ పథకాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి 2021 డిసెంబరు 23న కొప్పర్తిలో ప్రారంభించారు. 500 ఎకరాల విస్తీర్ణంలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పిస్తూ, రూ.8 వేల కోట్లతో ఏర్పాటు చేశారు. ఇప్పటికే రూ.660 కోట్ల పెట్టుబడులతో తొమ్మిది వేల మందికి ఉపాధి కల్పించే దిశగా పరిశ్రమలు వచ్చి చేరాయి. ఈఎంసీ రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. అలాగే జిల్లాలో ఏర్పాటు చేస్తున్న జెఎస్‌డబ్ల్యూ స్టీల్‌ ప్లాంట్‌కు మౌలిక వసతులు కల్పించేందుకు రూ.250 కోట్లు కేటాయించారు.

యోగి వేమన వర్సిటీకి నిధులు

యోగి వేమన విశ్వవిద్యాలయానికి తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.32.83 కోట్లు కేటాయించింది. దీంతోపాటు వైఎస్సార్‌ ఆర్కిటెక్చర్‌ అండ్‌ ఫైనార్ట్స్‌ యూనివర్సిటీకి రూ. 7.88 కోట్లు కేటాయించారు.

కేటాయింపులు

- జీఎన్‌ఎస్‌ఎస్‌ : రూ.855 కోట్లు
- హంద్రీ-నీవా : రూ.122.69 కోట్లు
- తుంగభద్ర బోర్డు : రూ.193.17 కోట్లు
- వెలిగొండ:రూ.101.47 కోట్లు
- రాజోలి, జొలదరాశి ఆనకట్టల నిర్మాణానికి: రూ.225 కోట్లు
- టీజీపీ: రూ.232 కోట్లు.
- పీబీసీ కెనాల్‌ వ్యవస్థ : రూ.106 కోట్లు
- యోగి వేమన వర్సిటీ : రూ.32.83 కోట్లు
- వైఎస్సార్‌ ఆర్కిటెక్చర్‌ అండ్‌ ఫైనార్ట్స్‌ వర్సిటీ : రూ.7.88 కోట్లు

అందరికీ ఆమోద యోగ్యం



పేద, బడుగు, బలహీన వర్గాల వారితో పాటు అందరికీ ఆమోద్యయోగ్యమైన బడ్జెట్‌ను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టింది. ఈ బడ్జెట్‌ కేటాయింపు అన్ని రంగాల అభివృద్ధి దోహద పడుతుంది.
–ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, జెడ్పీ చైర్మన్‌

జనరంజక బడ్జెట్‌



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ జనరంజకంగా ఉంది. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్‌ జగన్‌ తీసుకున్న చర్యలు బడ్జెట్‌లో ప్రతిబింబించాయి. అన్ని సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించారు.
– కె.సురేష్‌బాబు, వైఎస్సార్‌ సీపీ జిల్లా అధ్యక్షులు, నగర మేయర్‌

అన్ని వర్గాల అభివృద్ధికి దోహదపడుతుంది



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ అన్నివర్గాల అభివృద్ధికి దోహదపడుతుంది. ముఖ్యంగా పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయం.
–జి.శ్రీకాంత్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే

అందరికీ మేలు చేకూరుతుంది



రాష్ట్రంలో అన్ని వర్గాలకు మేలు చేకూర్చే బడ్జెట్‌. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ సామాజికవర్గాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా బడ్జెట్‌ రూపకల్పన జరిగింది. పట్టణాభివృద్ధి, వ్యవసాయం, వైద్యం, పేదలకు ఇళ్ల , గ్రామ,వార్డు సచివాలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపులు హర్షణీయం. –మేడా మల్లికార్జునరెడ్డి, ఎమ్మెల్యే, రాజంపేట

విద్యకు పెద్దపీట హర్షణీయం



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యకు ప్రాధాన్యం ఇచ్చింది. 10 శాతం రూ. 31,754 కోట్ల నిధులు కేటాయించడం హర్షనీయం.అమ్మ ఒడికి రూ.6500 కోట్లు, విద్యాకానుకకు రూ. 560 కోట్లు, మనబడి నాడు నేడుకు రూ.3500 కోట్లు కేటాయించడం అభినందనీయం.
– సీవీ ప్రసాద్‌, ఏపీటీఎఫ్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి

15 శాతం అదనంగా ఇవ్వాలి



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల పూర్తిగా అదనంగా 15 శాతం నిధు లు కేటాయించాలి. కడప ఉక్కు పరిశ్రమకు మౌలిక సదుపాయాల ఏర్పాటు కోసం రూ.700 కోట్లు కేటాయించడం సంతోషకరం.
–జి. చంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి

సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చారు



రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చారు. కడప–బెంగళూరు రైల్వే మార్గానికి రాష్ట్ర వాటా కింద రూ.10 వేల కోట్లు కేటాయించాల్సింది. కడప ఉక్కు పరిశ్రమకు రూ.200 కోట్లు కేటాయించి ఉండే బాగేండేది.
–నీలి శ్రీనివాసరావు, జిల్లా కాంగ్రెస్‌ పార్టీ అధ్యక్షుడు

సంక్షేమ పథకాలకు పెద్దపీట



ప్రభుత్వం బడ్జెట్‌లో వైద్య, ఆరోగ్యంతో పాటు సంక్షేమ పథకాలు, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం మంచిపరిణామం.
– రమేష్‌ పిచ్చాయ్‌, ఆర్థిక విశ్లేషకుడు, కడప

న్యూస్‌రీల్‌

ఆర్‌బీకేల తనిఖీ

గుర్రంకొండ : గ్రామాల్లో ఆర్బీకే సిబ్బంది గతంలో చేసిన ఈ–క్రాప్‌ నమోదుపై సామాజిక తనిఖీ నిర్వహిస్తామని జిల్లా వ్యవసాయాధికారిణి ఉమామహేశ్వరమ్మ అన్నారు.గురువారం మండలంలోని తరిగొండ, రామాపురం, గుర్రంకొండ, మర్రిపాడు ఆర్బీకేల్లో ఆమె ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రికార్డులు, ఈక్రాప్‌ నమోదు వివరాలు పరిశీలించారు. ఈక్రాప్‌ రబీ–2022 సామాజిక తనిఖీ కోసం ముసాయిదా జాబితాపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల తమ ఆర్బీకే సిబ్బంది గ్రామాల్లో చేపట్టిన ఈ–క్రాప్‌ నమోదు వివరాలు, వారు తయారు చేసిన రైతుల జాబితాను గ్రామసభల్లో చదివి వినిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఓ రత్నమ్మ, వీఓలు మహేష్‌, యోగితా, నవాజ్‌, చరణ్‌, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి 29 ప్రాజెక్టులు



ఇన్‌స్పైర్‌ మనాక్‌ జాబితాను విడుదల చేస్తున్న డీఈఓ, ఎస్‌ఎస్‌ఏ పీడీ

కడప ఎడ్యుకేషన్‌: ఉమ్మడి వైఎస్సార్‌ జిల్లా నుంచి ఇన్‌స్పైర్‌ మనాక్‌ రాష్ట్రస్థాయి పోటీలకు 29 ప్రాజెక్టులను నేషనల్‌ ఇన్నోవేషన్‌ ఫౌండేషన్‌ ఎంపిక చేసినట్లు జిల్లా సైన్సు అధికారి బి.మహేశ్వరెడ్డి తెలిపారు. జాబితాను డీఈఓ దేవరాజు, ఎస్‌ఎస్‌ఏ పీడీ అంబవరం ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి గురువారం విడుదల చేశారు. ప్రాజెక్టులు రూపొందించిన 29 మంది ఈ నెల 23, 24 తేదీలలో కాకినాడలో రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో కడప ఎంఈఓ పాలెం నారాయణ, జిల్లా స్కౌట్‌ అధికారి మడితాటి నరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆపదమిత్రలకు శిక్షణ

కడప సెవెన్‌రోడ్స్‌: కడప, అన్నమయ్య జిల్లాల్లోని వివిధ మండలాలకు చెందిన ఆపద మిత్ర కమ్యూనిటీ వలంటీర్లకు 12 రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం నుంచి జరగనుంది. ఈ విషయాన్ని జెడ్పీ సీఈఓ ఎం.సుధాకర్‌రెడ్డి తెలిపారు. కడప జెడ్పీ ఆవరణలోని డీపీఆర్‌సీ భవనంలో ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే శిక్షన ఈనెల 28వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. బద్వేలు, బి.కోడూరు. బి.మఠం, చక్రాయపేట, పోరుమామిళ్ల, పులివెందుల, కాశినాయన, సింహాద్రిపురం, తొండూరు, వీఎన్‌ పల్లె, వేంపల్లె, వేముల, నందలూరు, రాజంపేట, పుల్లంపేట, రామాపురం, లక్కిరెడ్డిపల్లె, రాయచోటి, చిన్నమండెం, వీరబల్లి మండలాల ఆపద మిత్ర కమ్యూనిటీ వలంటీర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు వివరించారు.

అమరజీవి ఆశయ సాధనకు కృషి చేయాలి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్‌ గిరీషా పీఎస్‌



అమరజీవి చిత్రపటానికి వందనం చేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని జిల్లా కలెక్టర్‌ గిరీషా పీఎస్‌ అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్‌ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లో అమరజీవి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కలెక్టర్‌ పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టర్‌ మాట్లాడుతూ తెలుగు మాట్లాడే వారందరికీ ప్రత్యేక రాష్ట్రం కావాలని, తన త్యాగాల ఫలితంగా తెలుగు రాష్ట్రం సాధించిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని, అన్నారు. కార్యక్రమంలో జాయింట్‌ కలెక్టర్‌ తమీమ్‌అన్సారియా, రాజంపేట సబ్‌ కలెక్టర్‌ ఫర్మాన్‌ అహ్మద్‌ఖాన్‌, కలెక్టరేట్‌ ఏఓ బాలకృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్‌ అధికారి సందప్ప తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఎస్పీ నివాళి

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని గురువారం అన్నమయ్య జిల్లా పోలీస్‌ ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఈబీ డీఎస్పీ రవి, ఆర్‌ఐ మహబూబ్‌వల్లి, డీసీఆర్‌బీసీ సీఐ రాజేంద్రప్రసాద్‌, దిశా సీఐ చంద్రశేఖర్‌ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటర్‌ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

- వైఎస్సార్‌ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 19,963 మంది హాజరు
- 96.61 శాతం హాజరు నమోదు





కడపలో పరీక్షలు రాసేందుకు హాజరైన విద్యార్థులు. పరీక్షా కేంద్రానికి వస్తున్న విద్యార్థినులు

కడప ఎడ్యుకేషన్‌: ఇంటర్మీడియట్‌కు సంబంధించి ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం వైఎస్సార్‌ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. విద్యార్థులు నిర్థీత సమయానికే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్‌ ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలను నిర్వహించారు.

700 మంది గైర్హాజరు

ఇంటర్‌ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 92 పరీక్షా కేంద్రాల్లో తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ, ఒకేషనల్‌ సబ్జెక్టుల పరీక్షలకు 20,663 మంది విద్యార్థులకు గాను 19,963 మంది హాజరు కాగా 700 మంది గైర్హాజరయ్యారు. దీంతో 96.61 శాతం హాజరు నమోదైంది.

పరీక్షా కేంద్రాల తనిఖీ

పరీక్షా కేంద్రాలను రాష్ట్ర ఇంటర్మీడియట్‌ బోర్డు పరిశీలకుడు రవిశంకర్‌నాయక్‌, ఆర్‌ఐవో రమణరాజు, నలుగురు జిల్లా పరీక్షల కమిటీ, నలుగురు ఫ్లయింగ్‌ స్క్వాడ్‌ సభ్యులు తనిఖీ చేశారు.వైఎస్సార్‌ ఉమ్మడి జిల్లాలోని 13 సమస్యాత్మక కేంద్రాల్లో 13 మంది సిట్టింగ్‌ స్క్వాడ్‌ను ఏర్పాటు చేశారు.

ఆన్‌లైన్‌ స్ట్రీమింగ్‌లో పర్యవేక్షణ

వైఎస్సార్‌ జిల్లా కేంద్రంలోని ఆర్‌ఐవో కార్యాలయం నుంచి ఇంటర్‌ జాయింట్‌ డైరెక్టర్‌ రవి ఆన్‌లైన్‌ స్ట్రీమింగ్‌ ద్వారా పర్యవేక్షిస్తూ పరీక్షా కేంద్రాల్లోని అధికారులకు సూచనలు, సలహాలను ఇచ్చారు. ఆర్‌ఐవో రమణరాజు మాట్లాడుతూ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. తాగునీరు,విద్యుత్‌ సౌకర్యంతోపాటు ప్రతి పరీక్షా కేంద్రంలో ఏఎన్‌ఎంను కూడా నియమించినట్లు చెప్పారు.



రాయచోటిలో పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్‌ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య

మాస్‌కాపీయింగ్‌ జరగకుండా చర్యలు

రాయచోటి: అన్నమయ్య జిల్లాలో జరిగిన పరీక్షలను జిల్లా ఇంటర్మీడియట్‌ విద్యాశాఖ అధికారి కృష్ణయ్య స్క్వాడ్‌ సభ్యులతో కలిసి పర్యవేక్షించారు. పబ్లిక్‌ పరీక్షలలో మాల్‌ ప్రాక్టీస్‌, మాస్‌ కాపీయింగ్‌ జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్‌ ఫోన్లు, ఏ ఇతర ఎలక్ట్రానిక్‌ వస్తువులను అనుమతించడం లేదన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ అమలు చేసినట్లు చెప్పారు. పరీక్షలు రాసే విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తినా వెంటనే కలెక్టరేట్‌లోని కంట్రోల్‌ రూమ్‌ ఫోన్‌ నంబరు. 08561–293006కు ఫిర్యాదు చేయవచ్చన్నారు.

మిషన్‌ మోడ్‌.. డెవలప్‌మెంట్‌ రోడ్‌

- పర్యాటకాభివృద్ధికి కేంద్రం ప్రత్యేక పథకం
- 14 పర్యాటక విభాగాల గుర్తింపు..
- అందులో వైఎస్సార్‌ జిల్లాలో తొమ్మిది విభాగాలు
- పర్యాటక భవిష్యత్తుపై పెరిగిన ఆశలు



గండికోట పెన్నాలోయ

కడప కల్చరల్‌: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పర్యాటకాభివృద్ధి కోసం దేశ వ్యాప్తంగా 14 రకాల పర్యాటక విభాగాలను గుర్తించారు. ఆయా విభాగాల అనుకూలతలను బట్టి ఆయా రాష్ట్రాలు, జిల్లాలలోని ఆయా ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం దేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రత్యేకంగా మిషన్‌ మోడ్‌ పథకాన్ని ప్రకటించారు. ఆయన ప్రకటించిన 14 రకాల పర్యాటక విభాగాలలో తొమ్మిది రకాల పర్యాటక విభాగాలు మన జిల్లాలో ఉండడం విశేషం. వీటిలో సగం మిషన్‌ మోడ్‌లో మన ప్రాంతంలో అభివృద్ధి చెందినా మన జిల్లా దేశంలోనే పెద్ద పర్యాటక హబ్‌గా పేరు పొందుతుంది.

- అన్ని రాష్ట్రాలలో పర్యాటకాభివృద్ధికి ప్రధాని మోదీ మిషన్‌ మోడ్‌ పథకాన్ని ప్రకటించారు. ఈనెల 3వ తేదీన కేంద్ర పర్యాటక రంగం ప్రత్యేక సమావేశంలో ఆయన ఈ మేరకు పథకంతోపాటు దాని వివరాలను ప్రకటించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ కాలం, ఎక్కువ ఆదాయం పొందే రంగం పర్యాటకమే గనుక దీన్ని వీలైనంత త్వరగా అమలులోకి తేవాలని ఆయన సంబంధిత అధికారులు, అమాత్యులను ఆదేశించారు.
- ఈ పథకంలో భాగంగా అనుకూలతలు, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను బట్టి ప్రకటించిన విభాగాలలో పర్యాటక రంగాన్ని తీర్చిదిద్దనున్నారు. ఆయన ప్రకటన ప్రకారం కోస్టల్‌ టూరిజం, హెల్త్‌ టూరిజం, బీచ్‌ టూరిజం, మాంగ్రూస్‌ టూరిజం, హిమాలయాస్‌ టూరిజం, అడ్వెంచర్స్‌, వైల్డ్‌లైఫ్‌, ఎకో, హెరిటేజ్‌, ఆధ్యాత్మిక, క్రీడ, జలవిహారం, ఆర్ట్‌ బేస్డ్‌ టూరిజంలకు అనువుగా ఉన్న ప్రాంతాలను తొలి దశలో గుర్తించనున్నారు. వీలైనంత వెంటనే అభివృద్ధికి ప్రణాళికలు పంపాలని, నిధులు మంజూరైన వెంటనే నిర్ణీత సమయంలో మిషన్‌ మోడ్‌ పద్ధతిలో ఆ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు.

అనువైన సమయం: మన ప్రాంతంలో ఇటీవలే పర్యాటక స్పృహ విశేషంగా పెరిగింది. కరోనా తర్వాత ఆర్థికంగా కూడా మన జిల్లాలో పర్యాటక రంగం నుంచి ముందుకంటే 18.5 శాతానికి పైగా ఆదాయం పెరిగినట్లు ఆయా వర్గాల అంచనా. ఒక వైపు గండికోట, మరోవైపు ఒంటిమిట్టతోపాటు మరి కొన్ని పర్యాటక ప్రాంతాలలో సందడి పెరిగింది. మోదీ ప్రకటించిన 14 పర్యాటక అంశాలలో మన జిల్లాలో తొమ్మిది అంశాలు పర్యాటకాభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయి.

14లో తొమ్మిది మన ప్రాంతంలో..

మోదీ ప్రకటించిన 14 రకాల టూరిజం విభాగాలలో మన వైఎస్సార్‌, అన్నమయ్య జిల్లాలలో తొమ్మిది రకాల విభాగాలు ఉండడం విశేషం. వైఎస్సార్‌ జిల్లాలో అడ్వెంచర్స్‌ టూరిజంలో గండికోటలోని అడ్వెంచర్స్‌ అకాడమి, అక్కడ బైక్‌ రైస్‌, రాఫిలింగ్‌, గ్లైడింగ్‌, యాచింగ్‌ తదితర అంశాలకు గండికోట అనుకూలంగా ఉంది.

- లంకమల, నల్లమల, శేషాచలం అడవులు తదితర ప్రాంతాలు వైల్డ్‌ లైఫ్‌, ఎకో టూరిజంలో అభివృద్ధి చేసుకునేందుకు వీలుంది. ఇడుపులపాయ, గండిక్షేత్రం, బ్యాక్‌వాటర్‌, వేయినూతుల కోన, నిత్యపూజకోన తదితర ప్రాంతాలు ఎకో టూరిజం విభాగంలో అభివృద్ధికి అనుకూలంగా ఉన్నాయి.
- గండికోట, సిద్ధవటం కోట, చింతకుంట చిత్రాలు హెరిటేజ్‌ టూరిజానికి నిలయాలుగా ఉన్నాయి.
- ఒంటిమిట్ట, పుష్పగిరి, బ్రహ్మంగారిమఠం, గండిక్షేత్రం ఆధ్యాత్మిక టూరిజం విభాగంలో అభివృద్ధికి అవకాశం కల్పించేలా ఉన్నాయి.
- గండికోట అడ్వెంచర్స్‌ అకాడమి, అక్కడి పెన్నానదిలో ర్యాప్లింగ్‌, బోటింగ్‌లు క్రీడా టూరిజం అభివృద్ధికి అవకాశం కలిగి ఉన్నాయి. గండికోట, పాలకొండలు, శిల్పారామాలు వెడ్డింగ్‌ డెస్టినేషన్‌ టూరిజం కింద అభివృద్ధి చేసుకోవచ్చు.
- సోమశిల వెనుక జలాలు, పాత కడప, ఒంటిమిట్ట చెరువులు, పార్నపల్లె, మైలవరం రిజర్వాయర్లు జలవిహార్‌ టూరిజానికి అనుకూలంగా ఉన్నాయి. మాధవరం చేనేతలు, వనిపెంట ఇత్తడి కళారూపాల గ్రామాలు కళల ఆధారిత టూరిజానికి అనుకూలంగా ఉన్నాయి.

అన్నమయ్య జిల్లాలో..

అన్నమయ్య జిల్లా పరిధిలో అడ్వెంచర్స్‌ టూరిజానికి హార్సిలీహిల్స్‌ కేంద్రం అవుతుంది. వైల్డ్‌ లైఫ్‌ విభాగంలో శేషాచలం అడవులు, శ్రీ వెంకటేశ్వర, పెనుశిల అభయారణ్యాలు, ఎకో టూరిజంలో హార్సిలీహిల్స్‌, రెడ్డెమ్మ కోన, రాజంపేట తుమ్మల బైలు ప్రాంతాలు అనువుగా ఉన్నాయి. హెరిటేజ్‌ టూరిజంలో గుర్రంకొండ కోట, నందలూరు బౌద్ధారామాలు, పాండవ గుళ్లు, ఆధ్యాత్మిక టూరిజంలో నందలూరు శ్రీ సౌమ్యనాథాలయం, అత్తిరాల, రాయచోటి శ్రీ వీరభద్ర స్వామి ఆలయం, చిన్నమండెం మండెం రాయుని ఆలయం, పీర్ల పండుగ, వెడ్డింగ్‌ డెస్టినేషన్‌ విభాగంలో హార్సిలీ హిల్స్‌, జలవిహారం విభాగంలో వెలిగల్లు, పింఛా ప్రాజెక్టులు, ఆర్ట్‌ టూరిజంలో కోడూరు శెట్టిగుంట కొయ్య బొమ్మల ఆధారంగా పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంది.

మహిళపై దాడి : ఇరువురిపై కేసు నమోదు

కలకడ : మహిళపై దాడిచేసి కొట్టి, గాయపరిచిన ఇరువురు వ్యక్తులపై కేసున మోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గురువారం మండలంలోని తాండ పంచాయతీ దిగువతాండకు చెందిన అంజేష్‌నాయక్ భార్య స్వాతిభాయ్‌ను అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌నాయక్, సునీల్‌నాయక్‌లు దుర్భాషలాడి, కొట్టి గాయపరిచినట్లు బాధితురాలి భర్త అంజేష్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.

వైద్య సేవల్లో పీలేరుకు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం

పీలేరు రూరల్ : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పీలేరు ఏరియా ఆస్పత్రికి రాష్ట్ర స్థాయిలో మూడో స్థానం దక్కిందని సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి నెలలో రాష్ట్రంలో 55 ఏరియా ఆస్పత్రులు ఉండగా అన్ని విభాగాల్లో పీలేరు ఆస్పత్రి సేవలు అందించడంలో మూడో స్థానం లభించడం అభినందనీయమన్నారు. అనంతరం టీబీ రోగులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ, ఆఫీస్ సూపరింటెండెంట్ లావణ్య పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య


మాధవ మృతదేహం

కలకడ : కలికిరి మండలం కె.రెడ్డివారిపల్లె పంచాయతీ చింతమాకులపల్లెకు చెందిన రామయ్య కొడుకు మాధవ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాధవ తాగుడుకు బానిసై కుటుంబ సభ్యులతో అసభ్యకరంగా ప్రవర్తించే వాడు. తల్లి దండ్రులు మందలించడంతో బుధవారం రాత్రి ఇంట్లోనుంచి బయటకు వచ్చి గురువారం కలకడ మండలం,కె.బాటవారిపల్లె పంచాయతీ బిసి కాలనీ సమీపంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుని అన్న ఆదినారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు
ప్రతి మంగళ, శుక్రవారములలో

WANTED
టఫే ట్రాక్టర్ షోరూం నందు పనిచేయుటకు
మేనేజరు మరియు సేల్స్‌మెన్స్ కావలెను.
పెండ్లిమర్రి, వేంపల్లి, సి.ఎస్.పల్లి, యర్రగుంట్ల, ముద్దనూరు, ... పెనగలూరు, రాయచోటి, ... బద్వేల్, ...
అనుభవము మరియు ... కలవు.
స్థానిక మండలాల వారికి అవకాశం.
సంప్రదించండి:
99634 76179, 99634 76169

GOUTHAMI INSTITUTE OF TECHNOLOGY & MANAGEMENT FOR WOMEN
(Approved by AICTE, New Delhi, S.B.T.E.T & Affiliated to JNTU, Anantapur)
Sai Nagar, Peddasettypalli (V), Proddatur, Kadapa(Dt)-516361.
EAMCET/ECET/ POLYCET Counselling Code: GTMW
WALK-IN-INTERVIEW
candidates are Interested to attend Walk-In-Interview for the Post of Professors, Associate/Assistant Professors in
• CSE • CSE (AI&ML) • ECE
• Mathematics • Physics • English, MBA • Lab Technician
Hostel : • Women Warden
Venue : Gouthami Institute of Technology & Management For women, Peddasettypalli, Proddatur.
Date : 18-03-2023&19-03-2023 (Saturday & Sunday), Time : 10-00AM
Note : Required Immediate Joining
Eligible candidates are requested to attend with resume, Original Certificates, A set of Xerox Copies of Certificates, Aadhar, Pan and Recent passport size photograph.
Contact : 9703972287, 9849570557 email to : gitamwpdtr@gmail.com
PRINCIPAL

గాలి.. వాన

- వైఎస్సార్, అన్నమయ్య జిల్లాల పరిధిలో అకాల వర్షాలు
- పలుచోట్ల వడగండ్ల వాన

రాయచోటి : వైఎస్‌ఆర్, అన్నమయ్య జిల్లాల పరిధిలో గురువారం సాయంత్రం అకాల వర్షం కురిసింది. ఉత్తర–దక్షిణ ద్రోణి ప్రభావంతో అన్నమయ్య జిల్లాలో పలుచోట్ల వడగండ్ల వాన కురిసింది జిల్లా పరిధిలోని మదనపల్లె, తంబళ్లపల్లె, రాయచోటి నియోజకవర్గాల పరిధిలో ఓ మోస్తరు వర్షం పడింది. కొన్ని చోట్ల వడగండ్ల వాన కురిసింది. మదనపల్లె, తంబళ్ళపల్లె నియోజకవర్గాల పరిధిలో వడగండ్ల వానతో భారీ ఈదురుగాలులు రావడంతో చాలా వరకు పంటలు దెబ్బతిని రైతులకు కష్టాన్ని మిగిల్చాయి. మరి కొన్ని ప్రాంతాలలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. అయితే ఈనెల 18న భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ వెల్లడించింది.

రామసముద్రంలో..

రామసముద్రం : రామసముద్రం మండలంలో గురువారం సాయంత్రం వడగండ్లతో కూడిన వర్షం కురిసింది. వర్షం ప్రారంభంకాకముందే వడగండ్లు రాలడం ప్రజలను ఆశ్చర్యానికి గురి చేసింది. వడగండ్ల కారణంగా వరి, టమోటా, మొక్కజొన్న, కొత్తిమీర తదితర పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

మదనపల్లెలో వడగండ్ల వాన

మదనపల్లె సిటీ : మదనపల్లె పట్టణంలో గురువారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈదురుగాలలతో కూడిన వర్షంతో పాటు వడగండ్లు పడ్డాయి. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతలు జలమయమయ్యాయి. పలు చోట్ల రేకుల షెడ్లు, చెట్లు నేలకొరిగాయి. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో నీలగిరిచెట్లు విరిగి పడ్డాయి. కార్యాలయ గోడ పాక్షికంగా దెబ్బతింది. మిషన్‌కాంపౌండ్‌లో రాయల్‌క్రాఫ్ట్ మెగా మేళాకు తాత్కాలిక రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు. త్వరలో ప్రారంభించాల్సి ఉండగా ఈదురుగాలులకు రేకుల షెడ్లు పూర్తిగా పడిపోయాయి. ఈదురుగాలుల కారణంగా విద్యుత్ లైన్లు తెగిపోయి పట్టణంలో 6 నుంచి 8.30 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. స్థానిక ఎంఎల్‌ఎల్ ఆస్పత్రి వద్ద డైవర్షన్ కాలువ వద్ద నీరు పెద్ద ఎత్తున నిలిచిపోయింది. దీంతో ఈ ప్రాంతం వర్షపునీటితో జలమయం అయింది. ఈ ప్రాంతవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాగిమానుసర్కిల్ ప్రాంతంలో వర్షపునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నీరుగట్టువారిపల్లె, ఏపీ నాయుడు కాలనీ ప్రాంతాలు జలమయం అయ్యాయి. మదనపల్లె మండలం బసినికొండ పంచాయతీ అగ్గిపెట్టెల ఫ్యాక్టరీ వద్ద పూరిగుడిసెలు దెబ్బతిన్నాయి. వడగండ్ల వర్షం కారణంగా మదనపల్లె మండలాల్లో టమాటా, మొక్కజొన్న ఇతర పంటలు దెబ్బతిన్నాయి. దీంతో పాటు నర్సరీలు దెబ్బతిన్నాయి.


రామసముద్రంలో కురుస్తున్న వర్షం

కమలాపురంలో ఓ మోస్తరు వర్షం

కమలాపురం : కమలాపురం నియోజకవర్గంలో ఓ మోస్తరు వర్షం కురిసింది. గురువారం సాయంత్రం ఒక్క సారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుంది. దీంతో ఒక్కసారిగా గాలితో కూడిన వర్షం కురిసింది. దాదాపు అరగంట పాటు కరెంట్ సరఫరా ఆగింది. ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఎలాంటి నష్టం జరగలేదు. అలాగే నియోజకవర్గంలోని వల్లూరు, చెన్నూరు, పెండ్లిమర్రి, సీకే దిన్నె మండలాల్లో కూడా ఓ మోస్తరు వర్షం కురిసింది.


మదనపల్లె : సబ్ కలెక్టర్ కార్యాలయంలో కూలిన నీలగిరి చెట్లు


ఎర్రగుంట్ల : పిడుగు పడడంతో కాలిపోతున్న చెట్టు


మదనపల్లె : నర్సరీలపై పడిన వడగండ్లు

పిడుగుపాటుతో వ్యక్తి మృతి


కామనూరు జహంగీర్ సాహెబ్ (ఫైల్)

కలికిరి : పిడుగు పడటంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన కలికిరి సమీపంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... కలికిరి–వాల్మీకిపురం మండలాల సరిహద్దు టీకలకోన సమీపం కొత్తచెరువు వద్ద వర్షానికి చింతచెట్టు వద్దకు చాటుకెళ్లిన సమయంలో పిడుగుపడటంతో కలికిరి పట్టణం మసీదు వీధికి చెందిన కామనూరు జహంగీర్ సాహెబ్(45) అక్కడికక్కడే మృతి చెందగా మరో ముగ్గురు స్వల్పగాయాలపాలయ్యారు. వీరిని కలికిరి ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు అందచేశారు. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా మృతునికి భార్య, ఇద్దరు ఆడ పిల్లలున్నారు. మృతుడు జహంగీర్ సాహెబ్ కలికిరి పట్టణం కొత్తపేటవీధి వైఎస్సార్‌సీపీ గృహసారథిగా పనిచేస్తున్నాడు.

ఎర్రగుంట్లలో కాలిపోయిన చెట్టు

ఎర్రగుంట్ల : యర్రగుంట్ల మండల పరిధిలోని ప్రొద్దుటూరు రోడ్డున గురువారం రాత్రి చెట్టుపై పిడుగు పడింది. దీంతో చెట్టు పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే తహసీల్దార్ ఎ నాగేశ్వరరావు స్పందించారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా అధికారులను అప్రమత్తం చేశారు. సాయంత్రం నుంచి ఉరుములు , మెరుపులతో కూడిన ఈదురు గాలులు బలంగా వీచాయి. ఒక్కసారిగా పెద్ద శబ్దంతో ప్రొద్దుటూరు రోడ్డున చెట్టు మీద పిడుగు పడింది. మంటలు చెలరేగి కాలిపోయింది.

నాటుబాంబు కొరికి కుక్కకు తీవ్రగాయాలు

- అర్ధరాత్రి ఉలిక్కిపడ్డ ఎర్రప్పగారిపల్లె
- వన్యప్రాణుల వేటకు నాటుబాంబులను వినియోగిస్తున్న వేటగాళ్లు


నాటుబాంబు కొరికి గాయాలపాలైన కుక్క

నిమ్మనపల్లె : అడవి జంతువులను చంపేందుకు వేటగాళ్లు అమర్చిన నాటుబాంబును ఓ కుక్క కొరికి తీవ్రగాయాలపాలైంది. అర్ధరాత్రి బాంబుపేలి గ్రామమంతా పొగలు కమ్ముకోవడంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. బుధవారం రాత్రి నిమ్మనపల్లె మండలం ముష్టూరు పంచాయతీ ఎర్రప్పగారిపల్లెలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలు... ఎర్రప్పగారిపల్లె గ్రామంలో బుధవారం రాత్రి 2.30 గంటల సమయంలో ఒక్కసారిగా నాటుబాంబు పేలుడు సంభవించింది. పెద్దశబ్దం రావడం, చుట్టూ పొగ వ్యాపించడంతో గ్రామస్తులు ఇళ్ల నుంచి బయటకు వచ్చారు. చుట్టూ ఏమి జరుగుతుందోనని కొంతసేపు ఆందోళన చెందారు. అనంతరం గాయపడిన కుక్కను గమనించి నాటుబాంబును కుక్క కొరకడం వల్ల అదిపేలి పెద్దశబ్దం వచ్చినట్లు గుర్తించారు. తీవ్రంగా గాయపడిన కుక్క విషమపరిస్థితిలో ఉందన్నారు. గురువారం ఉదయం ఫారెస్ట్, పోలీస్ అధికారులు, విలేకరులకు గ్రామస్తులు సమాచారం అందించారు. నాటుబాంబు పేలిన ఘటనపై స్థానికులు స్పందిస్తూ.. ఎర్రప్పగారిపల్లె గ్రామసమీపంలో నూరుకుప్పలకొండ అటవీప్రాంతం ఉందని, ఇక్కడ వన్యప్రాణులవేట, నాటుసారా తయారీ కొనసాగుతోందని తెలిపారు. గ్రామ సమీపంలోని పంటపొలాల వద్దకు అడవి జంతువులు వస్తుంటాయని, వాటిని చంపేందుకు వేటగాళ్లు కొందరు, వాల్మీకిపురం మండలం ఫతేపురం గ్రామానికి చెందిన మరి కొందరితో కలిసి విద్యుత్‌తీగలు అమర్చడం, నాటుబాంబులను వినియోగించడం చేస్తున్నారన్నారు. అడవి జంతువులను చంపి వాటి మాంసం విక్రయం ద్వారా ఆదాయం పొందుతున్నారని తెలిపారు. రాత్రివేళల్లో రైతులు సైతం పొలాల వద్దకు వెళ్లేందుకు భయపడాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. గతంలో వలసపల్లె గ్రామంలోనూ ఇలాంటి ఘటన జరిగిందన్నారు. అటవీ, పోలీస్ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ, నిఘా ఉంచి వన్యప్రాణుల వేట అరికట్టి వేటగాళ్లపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి సమీపంలోని మోట్లచెరువు వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి కరెంటు తీగలను అడవిలోకి అమర్చి వన్యమృగాలను వేటాడుతున్నట్లు తెలిపారు.

కర్ణాటక మద్యం సీజ్

ఐదుగురు నిందితుల అరెస్ట్


నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎస్‌ఈబీ ఏఈఎస్ రాధాకృష్ణ, సీఐ శ్రీహరిరెడ్డి

మదనపల్లె : కర్ణాటక మద్యం రవాణా కారును తనిఖీల్లో పట్టుకుని వాహనంతో సహా రూ.5లక్షల మద్యాన్ని సీజ్‌చేసిన ఘటన గురువారం జరిగింది. ఎస్‌ఈబీ సీఐ శ్రీహరిరెడ్డి కథనం మేరకు... బుధవారం రాత్రి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఏపీ–28డీజే–9649 మహీంద్రా లోగాన్ కారు వచ్చింది. కారును పోలీసులు నిలిపిన వెంటనే వాహనాన్ని వదిలి డ్రైవర్ అంజినాయక్(34), కారులో ఉన్న బాగేపల్లె బాబూమోహన్(25) దిగి పరిగెత్తారు. పోలీసులు వారిని పట్టుకున్నారు. ఎస్‌ఈబీ అధికారులు, తహసీల్దార్ సీకే.శ్రీనివాసులు, ఇద్దరు వీఆర్వోలు కారును తనిఖీ చేస్తే అందులో డబుల్ కిక్ ఫైన్ విస్కీ కేసులు..30, ఓల్డ్ అడ్మిరల్ కేసులు...5 మొత్తం 35 కేసుల డ్యూటీపెయిడ్ కర్ణాటక మద్యం కనిపించింది. నిందితులను ప్రశ్నిస్తే కురబలకోట మండలం చేనేతనగర్ సమీపంలోని కల్యాణి దాబాకు తీసుకువెళుతున్నట్లు చెప్పారు. కల్యాణి దాబాపై తనిఖీలు నిర్వహిస్తే డబుల్ కిక్ ఫైన్ విస్కీ కేసులు..5, ఓల్డ్ అడ్మిరల్.. 1కేసు కర్ణాటక మద్యం లభించింది. దాబా యజమాని దాబా సూరి, అతడి అనుచరులు టేకూరి గోపాల్, ప్రభాకర్‌లను అరెస్ట్ చేశారు. మొత్తం ఐదుమంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. కాగా ప్రస్తుతం అక్రమరవాణాలో నిందితుడుగా ఉన్న అంజినాయక్ ఇదే తరహాలో ఆరునెలల క్రితం ఇన్నోవా వాహనంలో అక్రమంగా మద్యం తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. గురువారం ఐదుగురు నిందితులపై కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్‌ఈబీ ఏఈఎస్ రాధాకృష్ణ, ఎస్‌ఐ అంజాద్‌బాషా, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION
■ చదువు మధ్యలో ఆపేసిన లేదా ఫెయిల్ అయిన వారికి 10th,ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, B.Tech, BCA, MCA పాసయ్యే ఛాన్స్ కలదు. నాగేష్ అకాడమీ, కడప. 75694 70023 [G-6355]

REAL ESTATE
PLOT FOR SALE
■ Maruthinagar Near Kesavareddy School 11సెంట్లు స్థలం అమ్మబడును. సంప్ర: 8500236681 [H-796737]
■ భాష్యం న్యూ HMDA వెంచర్ హైదరాబాద్ @ కొత్తూరు బెంగుళూరు హైవే 1 K.M అన్ని డె॥ క్లబ్‌హౌస్, స్విమ్మింగ్ పూల్ 50% బ్యాంక్ లోన్‌తో ప్లాట్లు కలవు. Ph: 9951329192 [HA-833]
LAND FOR SALE
■ Jammalamadugu, Sai Shivani Kalyana mandapam beside 2.34 Acer Land for Sale Contact: 9849546668 [HA-57739]
TO-LET
■ కడప నగరం, రామాంజనేయపురంలోని రాజంపేట మెయిన్ రోడ్డుకు సమీపంలో 3000 Sqt గల గోడౌన్ అన్నిరకాల సదుపాయాలు, భద్రతలతో బాడుగకు ఇవ్వబడును. సంప్ర: 8639033983, 9676887229. [C-781436]

SERVICES
CHANGE OF NAME
■ I, SHAIK GHOUSE S/o. SHIAK SABJAAN R/oF D.No. 23/413, KK Street, Proddaturu (To&M), Kadapa (Di), A.P. Now I Change My name as a SHAIK BABA GHOUSE S/o. SHAIK SABJAAN (NEW NAME). [C-781443]
■ I, SYED SHAIKSHA VALI F/o. SYED RAJA SAHEB M/o. SYED RASOOL BEE (New name) Previously called SYED SHAIKSHA VALI F/o. SYED RAJA SAYEB M/o. SYED RAJA SAHEB (old names), D.No. 16/482-3, Ghouse Nagar, Kadapa City, YSR (Di), AP. [C-781444]
ASTROLOGY
■ శ్రీ బాలాజీ అనుగ్రహ జ్యోతిష్య పీఠం పండిట్: శ్రీ బాలాజీ అనుగ్రహ ఆరధనతో విద్య, ఉద్యోగం, భార్యా భర్తల గొడవలు, కోర్టు కేసులు, వ్యాపారం, సంతానం, సమస్యలు ఎలాంటి సమస్యలు ఉన్న ఫోన్ ద్వారా పరిష్కారం. Ph: 9902893454 [H-793586]

WANTED
■ ప్రాఫిట్ షూ కంపెనీ, కడప, ప్రొద్దుటూరు మరియు పులివెందుల స్టోర్స్ నందు పనిచేయుటకు రిటైల్ షోరూంలో అనుభవం కల్గిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 8143867676. [C-781462]
■ G.K.S.Plywood & hardware Shoow room నందు పనిచేయుటకు అనుభవం గల వర్కర్స్ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.లోకల్ వారికి ప్రాధాన్యత. ప్రొద్దుటూరు.సంప్ర:8885225664, 9989434587. [C-781441]
■ హరూన్ బజాజ్ (త్రీ వీలర్స్) షోరూం, పులివెందుల, మైదుకూరు, ప్రొద్దుటూరు నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రొద్దుటూరు నందు పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 8143313838 Q:Inter, డిగ్రీ. [C-781445]
■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190596]
■ ఉద్యోగాలు: S.R. నూతనంగా ప్రారంభిస్తున్న బ్రాంచ్‌లలో జాబ్ చేయుటకు యువతీ, యువకులకు అవకాశం. Q: 10th, ఇంటర్, డిగ్రీ (P/F), Age: 18 to 28 నో ఫీజ్, Cell: 9177342337. [WA-6917]
■ VIP's ఇంట్లో పేషెంట్‌ని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q: 5th- డిగ్రీ. 10-30 వేల జీతం, భో+రూ ఫ్రీ, Hyd. Ph: 7995374999 [HA-1086]
■ సెక్యూరిటిగార్డ్స్ సూపర్‌వైజర్స్ హైదరాబాద్‌లో పని చేయుటకు కావలెను. జీతం: 13,000 -15,000/- రూం+భోజనం ఫ్రీ. Ph: 7569329230, 9848229947 [HA-10373]
■ నెల్లూరు ప్రముఖ ఆయిల్ కంపెనీలో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్సు కావలెను. 12గం॥ల డ్యూటీ, జీతం: 15000/-. ఫ్రీ రూం PF, ESI కలదు. కలదు. సంప్ర: 99594 44086. [NA-21841]
■ కొత్తగా ప్రారంభించిన మా కంపెనీ నందు 39 మంది స్త్రీ/పు ఉద్యోగాలు కలవు. జీ: 14000 + DA 6000 + ఫ్రీ రూమ్+ఫుడ్. అర్హత 7th to డిగ్రీ, సంప్ర॥ మోచంపేట, Opp: రామకృష్ణ స్కూల్, కడప. 9502400350. [A-7649]
■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ బల్బులు ఫిట్ చేసి ఇవ్వడం ద్వారా నెలకి 15,000–20000 వరకు జీతం మరిన్ని వివరాలకై. 7815811791 [G-795221]
■ ప్రముఖ ఫ్యాక్టరీలో పని చేయుటకు S.O, A.S.O, Guards కావలెను. 8 గంటల డ్యూటీ. Salary + Food + P.F + ESI సౌకర్యం కలదు. సంప్ర : 99590 86190, 90630 57461. [NA-11392]
■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రసులు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795232]
■ మదనపల్లి బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూంలో పనిచేయుటకు ఆఫీస్ బాయ్స్, ప్యాకింగ్ హెల్పర్స్ & అటెండర్స్ కావలెను, జీ:10,000, వ:20–35, PF, ESI కలదు, 9989139239, 7702496719. [T-1196135]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి
క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010224479
9010223797
9705898007

యువతి అదృశ్యం


పావని (ఫైల్)

నందలూరు (రాజంపేట) : నందలూరు గ్రామంలోని దిగువవీధికి చెందిన పత్తూరి పావని అనే యువతి అదృశ్యమైనట్లు ఏఎస్‌ఐ జెవీ సుబ్బరాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు జీవనోపాధి కోసం కువైట్‌లో ఉన్నారన్నారు. పావని నానమ్మతో కలిసి ఉంటోందన్నారు. టెన్త్‌వరకు చదువుకుని ఇంటి వద్దనే ఉందన్నారు. 14వ తేది ఉదయం ఆధార్ అప్‌డేట్ కోసం మీసేవకు వెళ్లి వస్తానని వెళ్లిందన్నారు. ఆ తర్వాత ఇంటికి రాలేదన్నారు. పావని నానమ్మ పత్తూరి లక్ష్మీదేవి ఇచ్చి ఫిర్యాదు ఆధారంగా మిస్సింగ్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రెండు మిస్సింగ్ కేసులు నమోదు


ఎం.నవీన్‌కుమార్


షర్మిల(ఫైల్)

మదనపల్లె : పట్టణంలోని టు టౌన్, తాలూకా పోలీసుస్టేషన్‌లలో మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. వివరాలు.. చిప్పిలి గ్రామానికి చెందిన రమేష్‌బాబు, లక్ష్మి దంపతుల కుమారుడు ఎం.నవీన్‌కుమార్ (14) పట్టణంలోని ఓ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. 12న సాయంత్రం ట్యూషన్‌కు వెళ్లేందుకు పట్టణంలోకి వచ్చాడు. ట్యూషన్ అనంతరం తిరిగి ఇంటికి రాకపోవడంతో తలిదండ్రులు పలు చోట్ల గాలించారు. ఆచూకీ లభించికపోవడంతో తాలూకా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- పట్టణంలోని రాంనగర్‌కు చెందిన హబీబ్‌ఖాన్ భార్య షర్మిల(22) రెండు రోజుల క్రితం నుంచి కనబడలేదని భర్త హబీబ్ ఖాన్ గురువారం టు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు టు టౌన్ హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పేకాటస్థావరంపై పోలీసుల దాడి

– రూ.1,30,990 నగదు సీజ్

రాజంపేట : మన్నూరు పోలీసుస్టేషన్ పరిధిలో గురువారం సుండువారిపల్లె సమీపంలోని ఓ తోటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు పేకాటస్థావరం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ.1,30,990 నగదు స్వాధీనం చేసుకుని, 12 మందిని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ భక్తవత్సలం తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదం కాదు... హత్యే !

బద్వేలు అర్బన్ : బద్వేలు పట్టణంలోని ఐలమ్మకాలనీకి చెందిన అమిలిపోగు లక్ష్మీదేవిది ప్రమాదం కాదని, హత్యేనని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. సీసీ కెమెరాలు, ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన సమాచారం మేరకు నిందితుడిని గుర్తించిన పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు. కాగా ఓ యువకుడు పెట్టిన వేధింపులు ప్రతిఘటించినందుకే ఈ హత్య జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. మున్సిపాలిటీ పరిధిలోని ఐలమ్మకాలనీకి చెందిన చప్పిడి వరదయ్య, బాలగురమ్మలకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారిలో పెద్ద కుమార్తె అయిన అమిలిపోగు లక్ష్మీదేవి (27) ఐదేళ్ల క్రితం అదే కాలనీకి చెందిన బాబును ప్రేమ వివాహం చేసుకుంది. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. భర్త కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా లక్ష్మీదేవి పట్టణంలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తూ ఉంటుంది. బుధవారం రాత్రి విధులు ముగించుకుని ఇంటికి వచ్చేందుకు శేఖర్ థియేటర్ వెనుకవీధిలో వస్తుండగా వల్లెరవారిపల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ అనే యువకుడు లక్ష్మీదేవితో అసభ్యకరంగా ప్రవర్తించాడు. దీనిని ఆమె ప్రతిఘటించినప్పటికీ వెంటపడుతూ వేధిస్తుండటంతో లక్ష్మీదేవి ఫోన్‌లో తన భర్తకు, తల్లిదండ్రులకు సమాచారమిచ్చింది. దీంతో చంద్రశేఖర్ వెళ్లిపోతుండటంతో లక్ష్మీదేవి తన ఫోన్‌లో చంద్రశేఖర్‌ను ఫోటో తీసింది. ఈ సమయంలో నెల్లూరు రోడ్డులోని క్రిష్టాకాంపెక్స్ వద్దకు వచ్చిన చంద్రశేఖర్‌ను లక్ష్మీదేవి అనుసరిస్తూ వచ్చింది. దీంతో ఆవేశానికి లోనైన చంద్రశేఖర్ లక్ష్మీదేవిని బలంగా తోసేయడంతో లారీ కింద పడి అక్కడికక్కడే మృతిచెందింది. వెంటనే చంద్రశేఖర్ అక్కడి నుండి పరారయ్యాడు. తొలుత పోలీసులు, మృతురాలి కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదమనే అనుకున్నప్పటికీ... సీసీ కెమెరాల ఆధారంగా, ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన సమాచారం ఆధారంగా హత్యేనని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. ప్రత్యక్ష సాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడి కోసం గాలిస్తున్నారు. గురువారం మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. కాగా నిందితుడు చంద్రశేఖర్‌ను కొన్నేళ్ల క్రితం భార్య వదిలేయడంతో సైకోగా మారి ఒంటరిగా వెళుతున్న మహిళలను వేధిస్తూ ఉంటాడని పోలీసుల విచారణలో బహిర్గతమైనట్లు తెలిసింది. కేసు విషయమై గురువారం మైదుకూరు డీఎస్పీ వంశీధర్‌గౌడ్, కడప ఫ్యాక్షన్ జోన్ డీఎస్పీ చెంచుబాబు, అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐలు కత్తి వెంకటరమణ, శ్రీకాంత్ దర్యాప్తు చేపట్టారు.

నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి


సాంకేతిక సదస్సులో సీడీలు ఆవిష్కరిస్తున్న శాస్త్రవేత్త డా.కిశోర్ కాంత్, ప్రిన్సిపాల్ తదితరులు

శాస్త్రవేత్త డా. ఎన్.కిశోర్‌నాథ్

కలికిరి : విద్యార్థులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని డిఫెన్స్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ శాస్త్రవేత్త డా. ఎన్.కిశోర్‌నాథ్ అన్నారు. కలికిరి జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఉపగ్రహ ప్రయోగానికి వినియోగించే వాహనం, అది పనిచేసే విధానం, తయారీకి వినియోగించే అధునాతన వినియోగాలను విద్యార్థులకు వివరించారు. డ్రోన్ టెక్నాలజీస్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అంశంపై టెక్నాలజీతో సాగునీటి ప్రాజెక్టులు, వంతెనలు, బహుళ అంతస్తుల భవనాలు తదితరాల్లో సులువుగా పగుళ్లను పసిగట్టి నివారణ చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈసీఈ విభాగం విద్యార్థులు ఏర్పాటు చేసిన 3డి ప్రింటింగ్ టెక్నాలజీ, నానో టెక్నాలజీ, 5జి టెక్నాలజీ, అల్ట్రాసోనిక్ రాడార్ సిస్టం ప్రదర్శనలను పరిశీలించారు. అనంతరం కళాశాల దశాబ్ద వార్షికోత్సవ వేడులను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్వీ సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపాల్ సుభాష్, మెకానికల్, ఈసీఈ, సివిల్ ఇంజనీరింగ్, సీఎస్‌ఈ విభాగాల హెచ్ఓడీలు నాగప్రసాద్ నాయుడుచ ఎం.వెంకటేశ్వరరావు, డి.నీరజ, షేక్ నజీరా, ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ కె.అపర్ణ, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వేగంగా మంగంపేట బెరైటీస్ భూసేకరణ

అధికారులకు కలెక్టర్ గిరీషా పీఎస్ ఆదేశం



రాయచోటి : ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణను వేగవంతంగా చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంగంపేట బెరైటీస్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ కాలనీ పురోగతిపై జేసీ, రాజంపేట సబ్ కలెక్టర్, అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బైరటీస్ ప్రాజెక్టుకు సంబంధించి అధిక ప్రాధాన్యత ఇచ్చి భూసేకరణ పూర్తి చేసి, త్వరగా ఆ భూమిని అప్పజెప్పాలని తహసీల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. మంగంపేట ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం తాగునీరు, డ్రైనేజీల ప్రతిపాదనలను త్వరగా సిద్ధం చేయాలని ఆరడబ్ల్యూ ఎస్‌ఈని ఆదేశించారు. కాలనీకి విద్యుత్ కనెక్షన్ కోసం ప్రతిపాదనలను రెండు రోజుల్లో ఇవ్వాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎస్‌ఈకి సూచించారు. ఆర్ అండ్ ఆర్ ప్రతిపాదన త్వరగా పంపాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. భూసేకరణ చేసిన తర్వాత భూమి స్వాధీనం, భూమిని ఏపీఎండీసీకి అప్పజెప్పేటపుడు పకడ్బందీగా పంచనామా చేయాలన్నారు. పులపుత్తూరు, మంగంపేట ప్రాంతాలను వారానికి ఒకసారి పరిశీలించి అక్కడ పురోగతి కనిపించేలా చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్‌అన్సారియా, రాజంపేట సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, ఓబులవారిపల్లి తహసీల్దార్ పీరుమున్నీ, కలెక్టరేట్ భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 30కి ఎత్తిపోతల పథకాల భూసేకరణ పూర్తి కావాలి

అన్నమయ్య జిల్లా పరిధిలో ప్రభుత్వం చేపట్టిన భారీ సాగునీటి ప్రాజెక్టుల్లో భాగంగా నిర్మిస్తున్న ఎత్తిపోతల పథకాలకు సంబంధించిన భూ సేకరణపై జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ దృష్టి సారించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లో జరికోన, గాలివీడు, రామాపురం, లక్కిరెడ్డిపల్లి, కలిబండ, బెస్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ భూ సేకరణను వేగవంతం చేసే విషయంపై తహసీల్దార్లు, ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా జరికోన, గాలివీడు, రామాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి భూ సేకరణను ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని తహసీల్దార్‌లను ఆదేశించారు. లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి భూ సేకరణ సర్వే పనులు చేసేటప్పుడు రికార్డులన్నీ తీసుకోవాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో ఏప్రిల్ 7వ తేదీకల్లా ప్రభుత్వ భూములు అప్పగించాలన్నారు.కలిబండ, బెస్తపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ సంబంధించి 15 రోజుల్లోగా ల్యాండ్ ప్లాన్ షెడ్యూల్స్ ఇవ్వాలని ఇరిగేషన్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు, రాయచోటి డీఆర్‌ఓ రంగస్వామి, ఇరిగేషన్ జిల్లా అధికారి కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.